సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...
ఎన్టీఆర్ - కృష్ణా
శుక్రవారం 24 జనవరి 2025 పేజీలు 8

కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీకి

## బెస్ట్ ఎలక్ట్రోరల్ ప్రాక్టీసెస్ అవార్డు



(మచిలీపట్నం మేజర్ న్యూస్)

కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీకి 2024 సంవత్సరానికి బెస్ట్ ఎలక్ట్రోరల్ ప్రాక్టీసెస్ అవార్డు లభించింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యాలయం నుండి ఉత్తర్వులు జారీ అయ్యాయి. గత ఏడాది కృష్ణాజిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిగా 2024 సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో అత్యుత్తమ పనితీరు కనపరిచినందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ బెస్ట్ ఎలక్ట్రోరల్ ప్రాక్టీసెస్ అవార్డుకు డీకే బాలాజీని ఎంపిక చేసింది. ఈనెల 25న నిర్వహించ నున్న నేషనల్ ఓటర్స్ డే రోజు ఈ అవార్డును ప్రధానం చేయనున్నారు.

### ప్రభుత్వ అభివృద్ధి పనులతో..

# పల్లెల్లో పండగే..

రాష్ట్రం అన్ని రంగాల్లోనూ సమగ్రాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి

రాష్ట్ర గృహ నిర్మాణం, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి







**నందిగామ, జనవరి 23, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వ అభివృద్ధి పనులతో పల్లెల్లో పండగ వాతావరణం నెలకొందని.. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనూ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర గృహ నిర్మాణం, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. గురువారం నందిగామ నియోజకవర్గంలోని చందర్లపాడు మండలం, గుడిమెట్ల గ్రామ పంచాయతీ పరిధిలో రూ.51లక్షలతో పూర్తిచేసిన పలు అభివృద్ధి పనులను రాష్ట్ర గృహ నిర్మాణంబీ సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి.. నందిగామ శాసన సభ్యులు తంగిరాల సౌమ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలసి ప్రారంభించారు. తొలుత గుడిమెట్ల శివారు లక్ష్మీపురంలో హౌసింగ్ కాలనీ వరకు జిల్లా ప్రజాపరిషత్ నిధులు రూ. 15 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డును ప్రారంభించారు.

మిగతా 2లో



ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసి

## మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)

ఎంపీ సొంత నిధులతో 145 స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ

జిల్లాలోని 145 ప్రభుత్వ పాఠశాలలకు పంపిణీ

145 ప్రభుత్వ పాఠశాల మైదానాలు అభివృద్ధి

గాంధీజీ మున్సిపల్ హైస్కూల్ పంపిణీ ప్రారంభోత్సవం

వివరాలు 2లో...

### పునరుత్పాదక ఇంధన హబ్‌గా..

# జిల్లాను తీర్చిదిద్దుదాం...



ఇంధన రంగంలో స్వయం సమృద్ధి దిశగా అడుగులేద్దాం

సమష్టి భాగస్వామ్యంతో సౌరశక్తి వినియోగంలో అగ్రగామిగా నిలుపుదాం

పీఎం సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, జనవరి 23, మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ జిల్లాను పునరుత్పాదక ఇంధన హబ్‌గా తీర్చిదిద్దే బృహత్తర కార్యక్రమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. విద్యుత్ శాఖ, డీఆర్‌డీఏ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ఎనికేపాడులో జరిగిన పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన జనజాగృతి ర్యాలీలో కలెక్టర్ పాల్గొన్నారు.

2

(మొదటిపేజీ తరువాయి)

## ప్రభుత్వ అభివృద్ధి పనులతో పల్లెల్లో పండగే..

అనంతరం మంత్రి పలు సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యమిస్తోందని తెలిపారు. విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని గాడిన పెట్టేందుకు గౌరవ ముఖ్యమంత్రి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషిచేస్తోందని వివరించారు. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, యువ నేత లోకేష్ రాత్రనక పగలనకా కష్టపడుతున్నారని పేర్కొన్నారు. పల్లెల్లో రహదారులు, డ్రైనేజీ తదితర వ్యవస్థలను ఆధునికీకరించడం వల్ల ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఒక పద్ధతి ప్రకారం, సమగ్ర ప్రణాళికతో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రిపై నమ్మకంతో లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయన్నారు. గూగుల్, టీసీఎస్, రిలయెన్స్ వంటి పెద్ద సంస్థలతో చేసిన చర్చలు ఫలిస్తున్నాయని మంత్రి పార్థసారథి తెలిపారు.

## స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనలో భాగస్వామ్యులు కావాలి



**గుడివాడ, మేజర్ న్యూస్:** స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనలో ప్రభుత్వ ఉద్యోగులు భాగస్వామ్యులు కావాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కోరారు. కృష్ణాజిల్లా ఎన్జీవో అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా ముద్రించిన 2025 సంవత్సర టేబుల్ క్యాలెండర్ ను రాజేంద్రనగర్ లోని తన స్వగృహంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము గురువారం ఉదయం ఆవిష్కరించారు. సీఎం చంద్రబాబు నాయుడి సారథ్యంలో స్వర్ణాంధ్రప్రదేశ్ దిశగా సాగుతున్న రాష్ట్రానికి ఉద్యోగ, ఉపాధ్యాయులు అండగా నిలవాలన్నారు. ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజల మంచి కోసం ఉద్యోగ వర్గాలు చేసే అన్ని కార్యక్రమాలకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని ఉద్యోగులతో చెప్పారు. పిచ్చోడి చేతిలో రాయిలా మారిన ఐదేళ్ల వైసీపీ పాలనకు స్వస్తి చెప్పి కూటమి పార్టీలకు పట్టం కట్టడంతో కీలక భూమిక పోషించిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రభుత్వం రుణపడి ఉంటుందన్నారు. గతంలో వైసీపీ ఇచ్చిన భూటకపు హామీలను నమ్మి పిచ్చివాడి చేతికి రాయి ఇచ్చినట్లు జగన్‌కు రాష్ట్రాన్ని అప్పగించామన్నారు. అయితే ప్రజలు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు జరిగిన పొరపాటు సరిదిద్దు కొన్నారన్నారు. పరిపాలన అనుభవనం ఉన్న చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిని చేశారని, కూటమిలో భాగస్వామైన జనసేన అధినేత డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ సహకారం, దేశప్రధాని నరేంద్రమోడి తోడ్పాటుతో రాష్ట్రం అభివృద్ధిలో ముందడుగు వేస్తుందని ఎమ్మెల్యే పునరుద్ఘటించారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవోస్ అసోసియేషన్ గుడివాడ అధ్యక్షులు కేపీ రావు, ప్రధాన కార్యదర్శి జి. రాజేంద్రప్రసాద్, పలువురు ఎన్జీవో నేతలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# పునరుత్పాదక ఇంధన హబ్‌గా జిల్లాను తీర్చిదిద్దుదాం

(మొదటిపేజీ తరువాయి)





సూర్యఘర్ పథకం ద్వారా స్థానిక నివాసి ఆర్.వీరరాఘవయ్య 15 రోజుల కింద ఏర్పాటుచేసుకున్న సోలార్ ప్యానెల్ వ్యవస్థను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పథకం ద్వారా ఇంటి పైకప్పుపై అధిక రాయితీతో, అతి తక్కువ ఖర్చుతో సోలార్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసుకొని కరెంట్ బిల్లుల భారాన్ని తగ్గించుకోవచ్చని.. ఈ పథకం అమలుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా దృష్టిపెట్టినట్లు వివరించారు. ఈ నేపథ్యంలో పథకాన్ని జిల్లాలో పెద్దఎత్తున అమలుచేసేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి కృషిచేస్తున్నట్లు తెలిపారు. రూ. 2 లక్షల విలువైన 3 కేడబ్ల్యూ సోలార్ ప్యానెల్‌ను రూ. 78 వేల రాయితీతో ఇంటి పైకప్పుపై ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. రాయితీ మినహా మిగిలిన సొమ్మును తక్కువ వడ్డీతో బ్యాంకు రుణంగా పొందొచ్చన్నారు. దాదాపు 20 ఏళ్లపాటు ఉచితంగా సౌర విద్యుత్‌ను పొందొచ్చని వివరించారు. 3 కేవీ వ్యవస్థ ద్వారా నెలకు 300 యూనిట్ల వరకు విద్యుత్‌ను ఉత్పత్తి చేయొచ్చని.. మన అవసరాలకు సరిపడా మిగిలిన సౌర విద్యుత్‌ను గ్రిడ్‌కు ఇవ్వడం ద్వారా ఆదాయం పొందొచ్చని, ఈ విధంగా గత రెండు నెలల్లో లబ్ధిదారులకు రూ. 33 లక్షలు ఇవ్వడం జరిగిందన్నారు. పథకం ద్వారా జిల్లాలో రెండు లక్షల కనెక్షన్లను లక్ష్యంగా నిర్దేశించుకున్నామని.. ఇప్పటివరకు దాదాపు 60 వేల రిజిస్ట్రేషన్లు జరిగాయన్నారు. స్వయం సహాయక సంఘ మహిళలు కూడా పెద్దఎత్తున రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారన్నారు. సౌర శక్తి ద్వారా కాలుష్యం లేని పర్యావరణ హిత ఇంధనాన్ని పొందొచ్చని.. పథకం అమల్లో జిల్లాను నెం.1గా నిలపడంలో, పునరుత్పాదక ఇంధన రంగంలో స్వయంసమృద్ధి దిశగా అడుగులేయడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఈ ఎ.మురళీమోహన్, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, నోడల్ అధికారి ఎం.భాస్కర్, సర్పంచ్ ఆర్.పూర్ణచంద్రరావు, వైస్ సర్పంచ్ టీవీవీఎస్ ప్రసాద్, విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేటి యువతరానికి స్ఫూర్తిదాయకంగా నిలిచిన ధీరుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్



**వత్సవాయి, జనవరి 23, మేజర్ న్యూస్ :** నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129 వ జయంతి సందర్భంగా మండలంలో మక్కపేట శ్రీ సాయి సెంచరీ హై స్కూల్ నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు నివాళులు అర్పించిన ఏపిపిఎస్ఏ డెమోక్రటిక్ జిల్లా ప్రైవేట్ స్కూల్స్ ప్రధాన కార్యదర్శి కొమరగిరి భరద్వాజ్.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవదుల్లేని త్యాగం, నిర్విరామ కృషి, అంతులేని వాత్సల్యం, పరిపూర్ణమైన సమగ్రమైన వివేకం, నిర్దాక్షిణ్యమైన పోరాటపటిమ కల్గి ఈ విశ్వములో అద్వితీయుడు మన నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం జీవితాన్నే త్యాగం చేసిన మహనీయుడు, సాయుధ పోరాటంతోనే స్వాతంత్ర్యం సాధ్యమని నమ్మిన యోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అన్నారు. జైహింద్ నినాదంతో భారత జాతీయోద్యమంలో యువగళానికి ప్రతీకగా నిలిచి తెల్లదొరలను ఎదిరించిన ధీరోదాత్తుడు సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. కోట్లాదిమంది దేశ యువత నేతాజీని స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి సెంచరీ హై స్కూల్ ప్రిన్సిపాల్ కొమరగిరి సవిత, విద్యార్థులు ఘన నివాళ్లు అర్పించారు.

## నేతాజీ సుభాష్ చంద్ర బోస్ దేశభక్తి అందరికీ ఆదర్శం



**జగ్గయ్యపేట,జనవరి 23, మేజర్ న్యూస్ :** స్వాతంత్ర్య సమరయోధుడు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని గురువారం పట్టణంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను, స్వాతంత్రోద్యమంలో ఆయన చేసిన పోరాటాలను స్మరించుకున్నారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్లు కొలగాని రాము, షేక్ సత్తార్, కాశీకిషోర్, జనసేన నాయకులు కటారి హరిబాబు, ఈమని కిషోర్, ఆవాల భవాని ప్రసాద్, శేషం ప్రసాద్, షేక్ ఖాజా, మారిశెట్టి కోటేశ్వరరావు, పోలంపల్లి బాలకోటి, పొన్నగంటి శ్రీనివాస్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసి మౌలిక సదుపాయాలు కల్పిస్తాం



**విజయవాడ బ్యూరో, జనవరి 23, మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ జిల్లాలోని విద్యార్థులు చదువులతో పాటు ఆటల్లో కూడా రాణించాలి..జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు కావాల్సిన వసతులు, మౌళిక సదుపాయాలకు సంబంధించి అండగా వుండి పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. విద్య, ఐటీల శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ తన సొంత నిధులతో జిల్లాలోని 145 ప్రభుత్వ పాఠశాలలకి స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ కార్యక్రమం ఎంపీ కేశినేని శివనాథ్ గురువారం గాంధీజీ మున్సిపల్ హైస్కూల్ లో ప్రారంభించారు. క్రీడా వికాసం పేరుతో పలు క్రీడలకు సంబంధించిన ఆట వస్తువులతో కూడిన కిట్స్ ను ఎంపీ కేశినేని శివనాథ్ ప్రభుత్వ పాఠశాలలకి అందించారు. వెస్ట్ నియోజకవర్గంలోని గాంధీజీ మున్సిపల్ హైస్కూల్, గొల్లపల్లి నాగేశ్వరరావు మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్, దాలవై సుబ్బరామయ్య మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్, పదార్తి సుందరమ్మ గర్ల్స్ హైస్కూల్, మౌలానా ఆజాద్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ లకు ఎంపీ కేశినేని క్రీడా వికాసం స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ చేశారు. అలాగే విద్యార్థులతో కాసేపు మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలకు ఎంపీ కేశినేని శివనాథ్ తన సొంత నిధులతో అందించిన ఈ స్పోర్ట్స్ కిట్స్ లో వాలీబాల్ నెట్స్, వాలీబాల్స్, త్రో బాల్ నెట్స్, త్రో బాల్స్, టెన్నికాయిట్ నెట్స్, టెన్నికాయిట్స్, హ్యాండ్ బాల్స్, షటిల్ నెట్స్, స్కిప్పింగ్ రోప్స్, చెస్ బోర్డ్ అండ్ కాయిన్స్, ఖో-ఖో పోల్స్, బాల్ బ్యాడ్మింటన్ కిట్, హై జంప్ స్టాండ్స్, టేక్ ఆఫ్ బోర్డ్ వున్నాయి. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ టిడిపి వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు చదివిన గాంధీజీ మున్సిపల్ హైస్కూల్ లో మంత్రినారా లోకేష్ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలకు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ కార్యక్రమం ప్రారంభించటం ఎంతో ఆనందంగా వుందన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ పాఠశాలల్లోని గ్రౌండ్స్ అధ్వాన్నంగా తయారై విద్యార్థులు ఆటలకు దూరంగా వున్నారు. ఎన్టీఆర్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విధ్యార్థులు చదువుల్లోనే కాదు..ఆటల్లో కూడా బాగా రాణించాలి.అందుకే తన సొంత నిధులతో జిల్లాలోని 145 ప్రభుత్వ పాఠశాలల్లో గ్రౌండ్స్ అభివృద్ధి చేయించి లాంగ్ జంప్ పిట్స్ సిద్ధం చేయంచినట్లు తెలిపారు. అలాగే విద్యార్థులకు అవసరమైన క్రీడా వస్తువులను కూడా జిల్లాలోని 145 ప్రభుత్వ పాఠశాల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. తనకి ఇష్టమైన నాయకుల్లో మంత్రి నారా లోకేష్ ఒక్కరన్నారు. విద్య శాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి విద్య వ్యవస్థలో వినూతన్న మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా తయారు చేసేందుకు మెగా పెరెంట్ టీచర్ మీటింగ్ ఒక పండుగ నిర్వహించాడని గుర్తు చేశారు. ఇక కాలేజీ విద్యార్థులు ఇబ్బంది పడకుండా మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించాడన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, యువతకు ఉద్యోగ అవకాశాల కల్పించేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారని చెప్పారు. విద్యార్థులు పరీక్షల్లో ఓటమి చెందినా నిరుత్సాహ పడకుండా విజయం సాధించే వరకు పట్టుదల తో కృషి చేయాలని సూచించారు.అలాగే ఎంత ఎదిగినా ఓదిగి వుండాలన్నారు. నూట పది సంవత్సరాల కలిగిన గాంధీజీ మున్సిపల్ హైస్కూల్ కి మంత్రి నారా లోకేష్ ను తీసుకువస్తానని విద్యార్థులకి చెప్పారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు ముందుకు రావాలన్నారు. అలాగే పాఠశాలల అభివృద్ధి భారం ప్రభుత్వం పై పడనీయకుండా సి.ఎస్.ఆర్. నిధులు తెచ్చేందుకు కృషిచేస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2047 స్వర్ణాంధ్రప్రదేశ్ కోసం శ్రమిస్తుంటే...మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా కష్టపడుతున్నారన్నారు. అనంతరం డీ.ఈ.వో సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వ పాఠశాలల మైదనాలు అభివృద్ధి చేయటంతో పాటు స్పోర్ట్స్ అందించినందుకు ఎంపీ కేశినేని శివనాథ్ ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులను చదువుతో పాటు ఆటల్లో కూడా రాణించే విధంగా తీర్చిదిద్దుతామన్నారు. ఆ తర్వాత స్టేట్ ఎస్.జి.ఎఫ్ సెక్రటరీ జి.భానుమూర్తి మాట్లాడుతూ ఎంపీ కేశినేని శివనాథ్ కృషి వల్ల విజయవాడ లో రెండు నేషనల్ గేమ్స్ జరిగాయన్నారు. ఇటీవల అండర్ 19 బాలికల జాతీయ వాలీబాల్ టోర్నమెంట్ జరగ్గా, ఈనెల 24వ తేదీ నుంచి జాతీయ సెపక్ తక్ర పోటీలు జరగనున్నాయన్నారు. ఎన్టీఆర్ జిల్లాలోని 145 ప్రభుత్వ పాఠశాలల మైదనాలు డెవలప్ చేయటంతోపాటు, స్పోర్ట్స్ కిట్స్ అందించిన ఎంపీ కేశినేని శివనాథ్ కు విద్యార్థులు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఈ.వో యు.వి.సుబ్బారావు, స్టేట్ ఎస్.జి.ఎఫ్ సెక్రటరీ జి.భానుమూర్తి, ఎన్టీఆర్ జిల్లా ఎస్.జి.ఎఫ్ సెక్రటరీ ఎమ్.శ్రీనివాసరావు, గాంధీజీ మున్సిపల్ హైస్కూల్ హెడ్మాస్టార్ మల్లికార్జున రెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఫతావుల్లా, ఎపీ బిల్డింగ్ అదర్ కన్ స్ట్రక్షన్ వర్కర్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు ఎన్టీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న జెఎస్‌డబ్ల్యూ డిఫెన్స్




విజయవాడ, జనవరి 23, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో మానవరహిత వైమానిక వ్యవస్థలను (యూఏవీఎస్) తయారు చేయడానికి వీలుగా అత్యాధునిక తయారీ సౌకర్యాన్ని స్థాపించడానికి జెఎస్‌డబ్ల్యూ డిఫెన్స్ యొక్క పూర్తి యాజమాన్య అనుబంధ సంస్థ అయిన జెఎస్‌డబ్ల్యూ యుఏవి లిమిటెడ్, తెలంగాణ ప్రభుత్వంతో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ వ్యూహాత్మక కార్యక్రమంలో భాగంగా, అమెరికాకు చెందిన ప్రముఖ రక్షణ సాంకేతిక సంస్థతో సాంకేతిక ఒప్పందం ద్వారా ఈ ప్రాజెక్టులో సుమారు రూ. 800 కోట్లు జెఎస్‌డబ్ల్యూ యుఏవి పెట్టుబడి పెట్టనుంది. దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సు (డబ్ల్యూఈఎఫ్)లో భాగంగా తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఉన్నతాధికారులు, జెఎస్‌డబ్ల్యూ గ్రూప్‌కు చెందిన పార్థ్ జిందాల్ సమక్షంలో ఈ అవగాహన ఒప్పందంపై సంతకాలు జరిగాయి. ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, "హైదరాబాద్, తెలంగాణ చాలా కాలంగా ప్రపంచ మార్కెట్‌లో సాఫ్ట్‌వేర్, ఫార్మా లీడర్‌గా స్థానం సంపాదించుకున్నాయి. స్పష్టమైన విధానం, పూర్తి ప్రయత్నాలతో, సెమీకండక్టర్, రక్షణ, ప్రైవేట్ స్పేస్ నుండి ఎఫ్ఎంసిజి వరకు అన్ని రంగాల తయారీలో పెట్టుబడుల కోసం స్పష్టమైన నాయకుడిగా మేము ఇప్పుడు తెలంగాణను తీర్చిదిద్దుతున్నాము. ప్రపంచం యొక్క చైనా ప్లస్ వన్ వ్యూహం కోసం తెలంగాణను ప్రపంచానికి ప్రాధాన్యత ఎంపికగా ఉంచడానికి తమ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ఫలితాలను ఇవ్వడం ప్రారంభించాయి" అని అన్నారు. జెఎస్‌డబ్ల్యూ గ్రూప్‌కు చెందిన పార్థ్ జిందాల్ మాట్లాడుతూ "భారతదేశంలో రక్షణ సాంకేతికతను స్వదేశీకరించడంలో కీలక పాత్ర పోషించాలనే తమ అచంచలమైన నిబద్ధతను ఈ అవగాహన ఒప్పందం నొక్కి చెబుతుంది. ఇలాంటి కార్యక్రమాలను సాధ్యం చేసే పరిశ్రమ-స్నేహపూర్వక విధానాల ద్వారా మార్గదర్శకత్వం, మద్దతు ఇచ్చినందుకు గౌరవనీయ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వానికి మేము హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నాము" అని అన్నారు. యుఎస్ 24 బిలియన్ డాలర్ల జెఎస్‌డబ్ల్యూ గ్రూప్‌లో భాగమైన జెఎస్‌డబ్ల్యూ డిఫెన్స్ ప్రైవేట్ లిమిటెడ్, గ్రూప్ 3మానవరహిత వైమానిక వ్యవస్థ (యూఏవీఎస్) అయిన షీల్డ్ ఏఐ యొక్క వి-బాట్‌ను స్వదేశీకరించడానికి, తయారు చేయడానికి ప్రముఖ యుఎస్ రక్షణ సాంకేతిక సంస్థ అయిన షీల్డ్ ఏఐ, ఐఎన్‌సితో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కలిగి ఉంది. ప్రపంచ స్థాయి యూఏవీఎస్ సాంకేతికతను దేశానికి తీసుకురావడం ద్వారా భారతదేశ రక్షణ సామర్థ్యాలను పెంచడంలో ఈ భాగస్వామ్యం ఒక ముఖ్యమైన ముందడుగును సూచిస్తుంది.

# కోటి 76 లక్షల విలువైన స్మగ్లింగ్ సిగరెట్లు స్వాధీనం

## కస్టమ్స్, సెంట్రల్ ట్యాక్స్ కమిషనర్ సాధు నరసింహారెడ్డి




**విజయవాడ, మేజర్ న్యూస్ :** విజయవాడ కస్టమ్స్ ప్రివెంటివ్ కమిషనరేట్ అధికారులు, గుంటూరు సెంట్రల్ జి ఎస్ టి అధికారులు కలిసి సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్ లో విజయవాడలో భారీగా విదేశీ గుర్తులు కలిగిన స్మగ్లింగ్ సిగరెట్ల ను స్వాధీనం చేసుకున్నట్లు కస్టమ్స్ అండ్ సెంట్రల్ ట్యాక్స్ కమిషనర్ సాధు నరసింహారెడ్డి తెలిపారు. గురువారం ఆటోనగర్ లోని కస్టమ్స్ ఎ.పి కార్యాలయంలో స్మగ్లింగ్ సిగరెట్ వివరాలను కమిషనర్ వెల్లడించారు. ఈ సందర్భంగా కమిషనర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ..విజయవాడ రామవరప్పాడు లోని ఓ గోడౌన్ లో విదేశీ గుర్తులు కలిగిన ప్యారిస్ బ్రాండ్ సిగరెట్లు దాచి వున్నట్లు గుర్తించామన్నారు. ఇవి ఎనభైఎనిమిది హెచ్.డి.పి.ఇ సంచుల్లో భద్రపరచివున్నాయన్నారు. సిగరెట్ ప్యాకింగ్ లపై ఎటువంటి హెచ్చరికలు లేవన్నారు. వీటిని పన్ను కట్టని నకిలీ బ్రాండెడ్ సిగరెట్లు గా గుర్తించి, మొత్తం 17 లక్షల 60 వేల సిగరెట్ స్టిక్ లను స్వాధీనపరచుకున్నామన్నారు. వీటి విలువ మార్కెట్‌లో కోటి 76 లక్షలు వుంటుందని కమిషనర్ తెలిపారు.

**సిగరెట్లు రవాణా చేస్తే అరెస్టే..** కస్టమ్స్ చట్టం 1962 ప్రకారం, 110 వ సెక్షన్ కింద సిగరెట్లు పట్టుకొనగా, ఈ సిగరెట్లు స్మగ్లింగ్ చేసిన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు కమిషనర్ నరసింహారెడ్డి వివరించారు. ఇద్దరు వ్యక్తులను బుధవారం విశాఖపట్నం లోని ఆర్థిక నేరాల కోర్టులో హాజరు పరచగా, అక్కడ ప్రత్యేక న్యాయమూర్తి ఇరువురికి రెండు వారాలు పాటు రిమాండ్ విధించినట్లు తెలిపారు. విదేశీ సిగరెట్లు అక్రమంగా దిగుమతి చేసుకున్నా, పన్ను చెల్లించని స్వదేశీ సిగరెట్లు రవాణా చేసినా అరెస్ట్ తప్పదని ఈ సందర్భంగా కమిషనర్ హెచ్చరించారు. ఇలాంటి సిగరెట్లు కిళ్లీ కొట్లలో అమ్మినా కూడా నేరమే అవుతుందని, భారీ జరిమానాలు కూడా వుంటాయని ఆయన స్పష్టం చేసారు. ఈ ఆర్థిక సంవత్సరంలో విజయవాడ కస్టమ్స్ కార్యాలయం 8 కోట్ల 26 లక్షల విలువైన 82లక్షల సిగరెట్ స్టిక్‌లను స్వాధీనపరచుకున్నట్లు కమిషనర్ తెలిపారు.

### ప్రజా సమస్యలు పరిష్కరించడంలో

# చిత్తశుద్ధితో పనిచేస్తాం

## మచిలీపట్నం నార్త్ తహసీల్దార్, వి. నాగభూషణం



మచిలీపట్నం మేజర్ న్యూస్ : మచిలీపట్నం నార్త్ తహసీల్దార్ గా నూతనంగా నియమితులైన వి. నాగభూషణంను తెలుగుదేశం పార్టీ 15 డివిజన్ ఇంచార్జ్, అసీం బేగ్, 45వ డివిజన్ తెలుగు దేశం పార్టీ ఇన్చార్జ్, పి. వి. ఫణి కుమార్, 45వ డివిజన్ తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, కొనకళ్ళ భాను,45వ డివిజన్ సచివాల ఎడ్మిన్, షేక్ అల్లాబక్షు,45వ డివిజన్ విఆర్ఓ, టి. రమాదేవి లు నార్త్ తహసీల్దార్, వి. నాగభూషణమును మర్యాదపూర్వకంగా గురువారం మచిలీపట్నం ఎమ్మార్వో కార్యాలయంలో కలుసుకుని పుష్పగుచ్చం అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా మచిలీపట్నం నార్త్ తహసీల్దార్ వి. నాగభూషణం మాట్లాడుతూ.ప్రజా సమస్యలను పరిష్కరించడంలో చిత్తశుద్ధితో పనిచేస్తాము అన్నారు. రెవెన్యూ డిపార్ట్మెంట్లో క్రింది స్థాయి అధికారులు కూడా చిత్తశుద్ధితో పనిచేస్తూ, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రజల మన్ననలు పొందితే ఉండే ఆనందం ఎంతో ఉంటుంది అన్నారు. రెవెన్యూ అధికారులు ప్రజలకు సకాలంలో అందుబాటులో ఉండి సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందించకపోతే ప్రజల నుంచి ఏమైనా కంప్లైంట్స్ వచ్చిన తగిన చర్యలు తీసుకోవడం లో కూడా క్రింది స్థాయి అధికారులపై వెనుకాడే ప్రసక్తే లేదు అన్నారు.



## సూర్య ఘర్ పథకంపై అవగాహన సదస్సు ర్యాలీ

**కంచికచర్ల జనవరి 23 మేజర్ న్యూస్ :** కేంద్ర కమిటీ ఆదర్శ గ్రామ జాబితాలో ఉన్న పరిటాల గ్రామంలో గురువారం సూరిగార్ పథకంపై అవగాహన సదస్సు ర్యాలీ తాసిల్దార్ జాహ్నవి ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా కంచికచర్ల మండల తహసిల్దార్ పి జాహ్నవి మాట్లాడుతూ సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటుతో నివాస గృహాలలోవారి స్వంత విద్యుత్‌ను ఉత్పత్తి చేసి విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించుకునేందుకు వీలుగా ఉంటుందన్నారు కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ పథకాన్నిజాతీయ స్థాయిలో నేషనల్ ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్ ఏజెన్సీ (ఎన్ పి ఐ ఏ), రాష్ట్ర స్థాయిలో స్టేట్ ఇంప్లిమెంటేషన్ ఏజెన్సీలు (ఎస్ ఐ ఏ ) అమలు చేస్తాయి అన్నారు. రూఫ్‌టాప్ సోలార్‌ను ప్రోత్సహించాలని విద్యుత్ వినియోగదారులను కోరారు. పీఎం సూర్య ఘర్ పథకంపై విద్యుత్ వినియోగదారులకు విస్తృత అవగాహన కల్పిస్తామని తద్వారా పెద్దఎత్తున ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోని కేంద్ర ప్రభుత్వం అందించే సబ్సిడీని వినియోగించుకోవాలని గ్రామస్తులకి సూచించారు.

## ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్ ఆర్థిక ఫలితాలు

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఐడిబిఐ బ్యాంక్ నేడు 2025 ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసికం (క్యూ3 ఎఫ్ వై25) ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ఈ త్రైమాసికం నికర లాభం రూ.1,908 కోట్లు కాగా, ఇది ఏడాది నుంచి ఏడాదికి 31శాతం వృద్ధిని నమోదు చేసింది. నిర్వహణ లాభం రూ.2,802 కోట్లుగా ఉంది. అదే విధంగా ఎన్ఐ యం 5.17 శాతంగా, నికర వడ్డీ ఆదాయం ఏడాది నుంచి 23 శాతం వద్ధితో రూ.4,228 కోట్లుగా ఉంది. డిపాజిట్ ఖర్చు క్యూ3-2024కి 4.34శాతం 4.63 శాతంగా ఉంది. అలాగే, 21.98 శాతంగా ఉండగా, ఇది ఏడాది నుంచి 166 బిపిఎస్ క్యూ3-20248 1.70 శాతం 1.99శాతం నమోదైంది.

## సామ్‌సంగ్ నుంచి గెలాక్సీ ఎస్ 25 సిరీస్



విజయవాడ, మేజర్ న్యూస్ : సామ్‌సంగ్ తమ తాజా గెలాక్సీ ఎస్ 25 అల్ట్రా, గెలాక్సీ ఎస్ 25 ప్లస్ గెలాక్సీ ఎస్ 25 స్మార్ట్‌ఫోన్‌లను విడుదల చేసినట్లు వెల్లడించింది. ఇవి సామ్‌సంగ్ ఇప్పటివరకు సృష్టించిన అత్యంత సహజమైన, సందర్భోచిత మొబైల్ అనుభవాలతో నిజమైన ఏఐ సహచరుడిగా నూతన ప్రమాణాన్ని నెలకొల్పాయి. "ప్రతి ఒక్కరూ తమ పరికరాలతో మరింత సహజంగా, సౌకర్యవంతంగా సంభాషించడానికి సహాయపడటానికి గెలాక్సీ ఏఐని అభివృద్ధి చేశాం. అదే సమయంలో వారి గోప్యత సురక్షితంగా ఉందని విశ్వసిస్తున్నాం" అని సామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ మొబైల్ ఎక్స్పీరియన్స్ బిజినెస్ ప్రెసిడెంట్, హెడ్ టిఎం రోహ్ అన్నారు.

## ఎన్జీవో అసోసియేషన్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**పామర్రు జనవరి 23 మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ నాన్ గెజిటెడ్ ఆఫీషియల్స్ అసోసియేషన్ (ఎన్జీవో)తరపున నూతనంగా ముద్రించిన 2025 సంవత్సరం క్యాలెండర్ ను పామర్రు లోని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కుమార్ రాజా మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు సంఘటితంగా ఉండి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేసేందుకు సహకరించాలని కోరారు. అలాగే వారికి ఎటువంటి సమస్యలు ఉన్నా దృష్టికి తీసుకువస్తే తాను వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎన్జీవో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఉల్లి కృష్ణ, అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు ఫరీద్ భాష, పామర్రు మండల ఎన్జీవో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పి.నగేష్, ఎ.రాము లతోపాటు పలువురు సంఘ నాయకులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో చక్రాల బండ్లు, ఇస్త్రీ పెట్టెల పంపిణీ




**పామర్రు జనవరి 23 మేజర్ న్యూస్ :** ఉయ్యూరు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రోటరీ కమ్యూనిటీ సర్వీసెస్ ట్రస్ట్ సహకారంతో గురువారం చక్రాల తోపుడు బండ్లు, ఇస్త్రీ బండి లను ఉచితంగా పంపిణీ చేశారు. 60వేల రూపాయల వ్యయంతో నలుగురు లబ్దిదారులకు తోపుడు చక్రాల బండ్లను, ఒక ఇస్త్రీ బండిని అందజేశారు. రోటరీ క్లబ్ అధ్యక్షుడు చొప్పరపు నాగ సుబ్రహ్మణ్యం ఈ సందర్భంగా మాట్లాడుతూ లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకొని ఆర్థికంగా పురోగతిని సాధించాలని పేర్కొన్నారు. రోటరీ కమ్యూనిటీ సర్వీసెస్ ట్రస్ట్ కార్యదర్శి సి.కె.వసంతరావు చేతుల మీదుగా లబ్దిదారులకు వీటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ మాజీ అసిస్టెంట్ గవర్నర్ ఎస్.సంపత్ కుమార్, సయ్యద్ అనీస్, సిహెచ్.వెంకటేశ్వరరావు, సిహెచ్. సాయి సుభాష్, రోటరీ క్లబ్ కార్యదర్శి అమీర్ మీర్జా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**లోకేష్ పుట్టిన రోజును పురస్కరించుకొని ఉచిత భోజనం**

**గుడివాడ, మేజర్ న్యూస్:** రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా గుడివాడ శాసనసభ్యులు వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్లో గురువారం ప్రజలకు ఉచితంగా భోజనం అందించారు. ఈ కార్య క్రమంలో తెలుగుదేశం పార్టీ గుడివాడ టౌన్ ప్రెసిడెంట్ దింట్యాల రాంబాబు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లింగం ప్రసాద్, పోలాసి ఉమా మహేశ్వరరావు, గుడివాడ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు సయ్యద్ జబీన్, రూరల్ పార్టీ ప్రెసిడెంట్ వాసే మురళి, టీం లోకేష్ నారా మచిలీపట్నం పార్లమెంట్ ఇంచార్జి వేగే వెంకట తరుణ్, సతీష్‌బాబు, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

**గోపు సత్యనారాయణ ఆధ్వర్యంలో...**



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** గురువారం కానూరు గ్రామంలో కృష్ణ జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ ఆధ్వర్యంలో విద్యాశాఖ, ఐటి శాఖా మంత్రి నారా లోకేష్ పుట్టిన రోజు, సందర్భంగా కేకు కటింగ్ చేయడం జరిగింది.అనంతరం గోపు సత్యనారా యణ మాట్లాడుతూ నారా లోకేష్ మన రాష్ట్ర అభివృద్ధి కొరకు అహర్నిశలు శ్రమపడుతూ రాష్ట్రానికి పెట్టు బడులు తీసుకొచ్చారని, అంతేకాకుండా రాష్ట్రం లోని అన్ని హైస్కూళ్లలో ఒకే రోజున మెగా పేరెంట్స్ డే నిర్వహించడంలో ప్రముఖ పాత్ర పోషించారని, అలానే ఇటీవలే దావూస్ వెళ్లి మన రాష్ట్రానికి సాఫ్ట్వేర్ కంపెనీలు వచ్చేటట్టుగా ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీ ప్రతినిధులతో చర్చ లు జరిపారని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పీతా రాము,బొమ్మిడి పెద్దఏడుకొండలు, గోపు వెంకటరమణ, బొలిశెట్టి నాని, గోపు నగేష్ కుమార్, గోపు నాగ మహేష్ బాబు, మోకా రాజు, కొక్కిలిగడ్డ గోపాలకృష్ణ, బోట్ల సా యి, మోకా శివ కుమార్, బోట్ల రాజేష్,జి.విజయ్ కుమార్, అద్దాల కన్నయ్య, అద్దాల వెంకన్న,గమిడి ఇమ్మానియేలు, సిద్దిరెడ్డి బుద్ధేశ్వర రావు, జొన్నల బ్రహ్మం తదితరుల పాల్గొన్నారు.

**అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న నారా లోకేష్**
**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్**



**గన్నవరం, జనవరి 23, మేజర్ న్యూస్ :** గన్నవరం టీడీపీ క్యాంప్ కార్యాల యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ 42వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు 42 కేజీల భారీ కేక్‌ను కట్ చేసి నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. లోకేష్ జన్మదినాన్ని పురస్కరిం చుకుని తెలుగుదేశం పార్టీ జీవిత కాలం సభ్యత్వంను ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు నమోదు చేయించుకున్నారు. జిల్లాలో సభ్యత్వ నమోదులో మొదటి స్థానంలో నిలిపిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు మం డలాల నాయకులు, కూటమి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

**గుడివాడ టీడీపీ కార్యాలయం ప్రజావేదికలో..**



**గుడివాడ, మేజర్ న్యూస్ :** విద్య, సాంకేతిక రంగాల్లో రాష్ట్రాన్ని ప్రగతి పథంలోకి తీసుకెళ్లడమే ఆశయంగా మంత్రి లోకేష్ అహర్నిశలు శ్రమిస్తున్నారని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఆధ్వ ర్యంలో నియోజకవర్గ టీడీపీ కార్యాలయం ప్రజా వేదికలో మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు గురువారం ఉదయం ఘనంగా జరుపుకున్నారు. కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్‌ను ప్రగతి పదంలో తీసుకెళ్లేందుకు ఐటీ, ఏఐ, డ్రోన్ టెక్నాలజీతో రాష్ట్రాన్ని ముందు వరుసలో నిలబెట్టడమే లక్ష్యంగా లోకేష్ క్షణం తీరిక లేకుండా అహర్నిశలు శ్రమిస్తున్నారని ఎమ్మెల్యే ఈ సందర్భంగా కితాబిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివా సరావు, సీనియర్ టీడీపీ నాయకులు పిన్నమనేని బాబ్జి, లింగం ప్రసాద్, గుడి వాడ పట్టణ టీడీపీ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, నియోజకవర్గ పరిధిలోని టీడీపీ, బీజెపి, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, తెలుగు మహిళ, తెలుగు యువత, అనుబంధ విభాగాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**నందిగామ పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో...**



**నందిగామ, జనవరి 23, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఏపీ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.కార్యాలయంలో పార్టీ శ్రేణులు, యువతతో కలసి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు. లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ఆయన నిండు నూరే ళ్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహిం చాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**కంచికచర్లలో..**



**కంచికచర్ల జనవరి 23 మేజర్ న్యూస్ :** స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద విద్య శాఖ మంత్రి నారా లోకేష్ 42వ పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ నందిగామ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య అతిథిగా హాజరై 42 కేజీల కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**ఏ కొండూరులో మండల టీడీపీ ఆధ్వర్యంలో..**



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఏపీ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు గురువారం ఏ కొండూరులో మండల టీడీపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు గద్ది కృష్ణారెడ్డి, టీడీపీ నాయకులు అలవా ల రమేష్ రెడ్డి, వనపర్ల డేవిడ్ రాజు, గోపి రాజు పలువురు పాల్గొన్నారు.

**పామర్రులోని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో ..**



**పామర్రు జనవరి 23 మేజర్ న్యూస్ :** రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు నారా లోకేష్ 42వ జన్మదిన వేడుకలను పామర్రులోని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. స్థానిక శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన లోకేష్ జన్మదిన వేడుకల కార్యక్రమంలో భాగంగా మహిళలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, కృష్ణా డెల్టా తూర్పు ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షుడు వల్లూరుపల్లి గణేష్, పార్టీ నాయకులు చింతపల్లి వెంకటేశ్వరరావు, మూడే శివశంకరరావు, దాలిపర్తి ప్రసాద్ రావు, చాట్ల రమేష్ లతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**మైలవరంలో మిన్నంటిన మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవ వేడుకలు.**
**పాల్గొన్న శాసనసభ్యులు కృష్ణప్రసాదు లంకా లితీష్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ**

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి, ఏపీ మానవ వనరుల అభివృద్ధి, ఐటీ ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవ వేడుకలు మైలవరం పట్టణంలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఎన్టీఆర్ సర్కిల్ వద్ద నిర్వహించిన ఈ వేడుకలలో స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొని కేకును కట్



చేశారు. నారా లోకేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నారా లోకేష్ నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేశారు. తొలుత స్వర్గీయ, అన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముందుగా తెలుగు యువ త నియోజకవర్గ అధ్యక్షులు లంకా లితీష్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. వార్త మండలి, నవజనత దినపత్రికల నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. అనంతరం వేముల బాబు ఆధ్వర్యంలో కటారి ఉమామహేశ్వరరావు ట్రాక్టర్ షెడ్లో నారా లోకేష్ జన్మదిన వేడుకల సందర్భం గా కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ కి ఘనంగా స్వాగతం లభించింది. ఎన్డీఏ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**కొడాలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో..**



**ఘంటసాల, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కొడాలి తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల సోద రులకు అధ్యక్షతన తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధా న కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు గురు వారం ఘనంగా నిర్వహించారు. చౌదరి బాబు మాట్లాడుతూ అభివృద్ధి కాంక్షకుడు విజన్ ఉన్న నాయకుడు అని, నారా లోకేష్ తోనే ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని ఆయన ఆకాంక్షించారు. ముందుగా మాజీ మొవ్వ మార్కెట్ యార్డ్ చైర్మన్ తుమ్మల జనార్దన్ బాబు కేక్ కట్ చేయగా, తెలుగు దేశం పార్టీ నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్ తదితర నాయకులకు మిఠాయిలు తినిపించారు.

**యువనేతకు జన్మదిన శుభాకాంక్షలు : జి.కొండూరు మండల టీడీపీ**



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** ప్రియతమ నాయకులు రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టి నరోజు సంద ర్భంగా జి.కొండూరు మండలతెలుగుదేశంపార్టీ కార్యాలయంలో నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మండల పార్టీ అధ్యక్ష కార్య దర్శులు పజ్జూరు రవికుమార్, లంక రామకృష్ణ వరప్రసాద్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ ఉయ్యూరు నరసింహారావు, ఎంపీటీసీ నూతక్కి అపర్ణ, డీసీ చైర్మన్ ఉమ్మడి వెంకటస్వామి, డబ్ల్యూయూఏ అధ్యక్షులు కీసర వెంకటేశ్వర రెడ్డి, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**మెండెం జమలయ్య ఆధ్వర్యంలో..**



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మైలవరం నియోజకవర్గం కొత్తూరు తాడేపల్లిలో ఎస్సీ కాలనీ లో టీడీపీ ఎస్సీ సెల్ మైలవరం నియోజకవర్గ కార్యదర్శి మెండెం జమలయ్య ఆధ్వర్యంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువగళం సారధి, రాష్ట్ర మంత్రి, యువ కిశోరం యుకులం పాదయాత్రతో అరాచక పాలనను అంతమొందించిన నారా లోకేష్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్త మధ్య కేకు కట్ చేసి లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని కోరారు.

# అత్యంత వైభవంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** రాష్ట్ర గనులు, మైనింగ్ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలలో నగరంలో వివిధ ప్రాంతాల్లో పాల్గొన్నారు. 22వ డివిజన్లో కొల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. పాఠశాల విద్యార్థులతో కలిసి మంత్రి కొల్లు రవీంద్ర లోకేష్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థితిలో రాణించాలని వారికి శుభాశీస్సులు అందించారు. ఈ సందర్భంగా లోకేష్ యువసేన అధ్యక్షుడు మాటూరి దీపు ఆధ్వర్యంలో ఈడేపల్లి లోని ప్రభుత్వ వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి వృద్ధులకు పండ్లు,దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బాబా ప్రసాద్ టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



**తోట్ల వల్లూరు మండలం గరికపర్రు గ్రామంలో..**

**పామర్రు జనవరి 23 మేజర్ న్యూస్ :** పామర్రు నియోజకవర్గ పరిధిలోని తోట్ల వల్లూరు మండలం గరికపర్రు గ్రామంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను వైభవంగా నిర్వహించారు. గరికపర్రు గ్రామం లోని కళ్యాణ మండపంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరపనేని శివరాం ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో స్థానిక శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్, మండల పార్టీ కార్యదర్శి ఈడే రేణుక రావు, పార్టీ నాయకులు నెక్కలపు మురళి, కల్లం వంశీకృష్ణారెడ్డి, గరికపర్రు గ్రామ సర్పంచ్ వీరంకి వరహాల రావు, ఎంపీటీసీ సభ్యుడు నర్రా వెంకట అప్పారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేకును ఎమ్మెల్యే కుమార్ రాజా, గొట్టిపాటి రామకృష్ణ ప్రసాదులు కట్ చేసి లోకేష్ జన్మదిన వేడుకలను ప్రారంభించారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



**అవనిగడ్డలో ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు..**

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు అవనిగడ్డ మండలంలో ఘనంగా జరిగాయి. తెలుగుదేశం నాయకుడు, ఎన్నారై పారిశ్రామికవేత్త బొబ్బా గోవర్ధన్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేకు కత్తిరించి వేడుకలు ప్రారంభించగా ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నేతలు కొల్లూరు వెంకటేశ్వరరావు, బండే కనకదుర్గ, కర్రా సుధాకర్, మొఘల్ మోరాద్ బేగ్, పరుచూరి దుర్గాప్రసాద్, ఘటసాల రాజమోహనరావు, రత్తయ్య,విశ్వనాదపల్లి పాప, మండలి వెంకటేశ్వరరావు మెడీకొండ విజయ్, కనగాల సత్యం బాబు, కోట సాయి, తూమాటి ప్రసాద్, అడపా శ్రీను, తదితరులు పాల్గొన్నారు.. అనంతరం బొబ్బా గోవర్ధన్, పార్టీ నేతలు అవనిగడ్డ ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు రొట్టెలు పళ్ళు పంపిణీ చేసారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేయాలి

**జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖర రావు**

మచిలీపట్నం మేజర్ న్యూస్ గురువారం డిఆర్ఓ తమ ఛాంబర్ లో అధికారులతో సమావేశం నిర్వహించి జాతీయ ఓటర్ల దినోత్సవం ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు, ఈనెల 25వ తేదీ జిల్లా కేంద్రంలో జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించాలని అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. 25వ తేదీ ఉదయం 9 గంటలకు స్థానిక లక్ష్మీ టాకీస్ సెంటర్ వద్ద నుండి జిల్లా పరిషత్ సెంటర్ వరకు పాఠశాలల, కళాశాలల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించాలని, ఈ ర్యాలీలో ప్లకార్డుల ప్రదర్శన, నినాదాలు చేస్తూ ఓటు యొక్క ప్రాముఖ్యత తెలియజేస్తూ ర్యాలీ నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్ర మాలలో ఎన్సిసి, నెహ్రూ యువ కేంద్రం, యువజన సంఘాలను భాగస్వా మ్యం చేయాలన్నారు. అనంతరం జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాలులో జాతీయ ఓటర్ల దినోత్సవం సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. సమావేశం లో తొలుత ప్రతిజ్ఞ చేయిస్తారని, కేంద్ర ఎన్నికల సంఘం అధికారుల ప్రసంగం ప్రత్యక్ష ప్రసారం ఉంటుందని, అనంతరం వృద్ధ ఓటర్లకు సత్కారం, యంగ్ ఓటర్లకు ఫోటో ఓటరు గుర్తింపు కార్డులు పంపిణీ ఉంటాయన్నారు.



అనంతరం వివిధ కళాశాలలో పాఠశాల విద్యార్థులకు ఓటు యొక్క ప్రాముఖ్యత గురించి చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతి ప్రధానం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలన్నారు. బందరు ఆర్డీవో కే స్వాతి, బందరు డిఎస్పి చప్పిడి రాజా, డీఈవో పి వి జె రామారావు, డి ఎస్ డి వో ఝాన్సీ లక్ష్మి, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ ఆనంద్ కుమార్, తాసిల్దారు నార్త్ వి నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.



**జనవాణి కార్యక్రమంలో పాల్గొన్న నరేష్**

**పామర్రు జనవరి 23 మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో పామర్రు నియోజకవర్గ సమన్వయ కర్త తాడిశెట్టి నరేష్ పాల్గొన్నారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో పి. గన్నవరం శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించగా తాడిశెట్టి నరేష్, వీర మహిళా విభాగం నాయకురాలు రావి సౌజన్య, న్యాయ విభాగం సభ్యులు బి.వి. గిరిధర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆయనకు సహకారం అందించారు.

# ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి



**నేతాజీ సేవాదళ్ ఆధ్వర్యంలో..**

**నందిగామ, జనవరి 23, మేజర్ న్యూస్ :** పట్టణంలోని రథం బజార్లో నేతాజీ సేవాదళ్ వ్యవస్థాపక అధ్యక్షులు పూజా రామ్ మోహన్ రావు ఆధ్వర్యంలో ఘనంగా భారత జాతీయ ఉద్యమ నాయకులు ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాప కులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ న్యాయవాది సుంకర సూర్యనా రాయణ, విశిష్ట అతిథిగా నందిగామ పట్టణ మున్సిపల్ కమిషనర్ ఇవి రమణ బాబు, గౌరవ అతిథిగా నందిగామ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అభిమన్యు నాయక్‌లు విచ్చేసి నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి గౌరవ వందనం తెలియజేసి నేతాజీ జీవితం గురించి, రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో ఆయన భారత స్వాతంత్రం కోసం చేసినటువంటి నిరూపమానమైన త్యాగాల గురించి పోరాటాల గురించి హాజరైన శ్రీ రామకృష్ణ విద్యానికేతన్ విద్యార్థులకు తెలియ జేశారు. విద్యార్థులు ప్రతి ఒక్కరు కూడా నేతాజీ సుభాష్ చంద్రబోస్ ను ఆద ర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం అతిథులకు, కార్యక్రమ నిర్వాహకులు పూజారి రామ్మోహన్రావు శాలువాతో సత్కరించడం. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పూ జారి రాజేష్ బీజేపీ నందిగామ రూరల్ అధ్యక్షులు కోవెలమూడి వెంకటేశ్వరరా వు, సీనియర్ అధ్యాపకులు తాటి రామకృష్ణ, డాక్టర్ సత్యనారా యణ, విశ్వ హిందూ పరిషత్ నాయకులు వందేమాతరం అశోక్, విద్యానికేతన్ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



**నందిగామ పట్టణంలోని కాకాని నగర్ కార్యాలయంలో..**

**నందిగామ, మేజర్ న్యూస్:** పట్టణంలోని కాకాని నగర్ కార్యాలయంలో గురు వారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా కూటమి నేతలతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మె ల్యే తంగిరాల సౌమ్య అర్పించారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ.. జాతికి చంద్రబోస్ అందించిన స్ఫూర్తిని కొనసాగిస్తూ మన సమాజంలోని ప్రజ ల హక్కులను, స్వేచ్ఛను కాపాడుకుందామని తెలియ జేశారు. ఈ కార్యక్రమం లో వివిధ హోదాలో ఉన్న టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ జయంతి కార్యక్రమం**

**గుడివాడ, మేజర్ న్యూస్:** నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘ నంగా నిర్వహించారు. బోస్ విగ్రహానికి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



**విప్లవ తేజం నేతాజీకి ఘన నివాళులు**



**కృత్తివెన్ను మేజర్ న్యూస్ :** విప్లవ తేజం ప్రముఖ స్వా తంత్ర్య సమరయోధుడు, అజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థా పకుడు స్వర్గీయ నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లె పాలెంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయుడు కొప్పినీడి సూర్య ప్రకాష్ నేతా జీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి 2 ఎస్.కె.డి.వి. ప్రసాద రావు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో నేతాజీ పాత్ర అత్యంత కీలకమైనదన్నారు. నేతాజీ కి జయంతి కి నివాళు లర్పించడమే గాని వర్ధంతి అనేది లేని నాయకుడని కొనియాడారు. ఈ కార్య క్రమంలో విజయ్ కుమార్, యేసు బాబు, జె రాజ్య లక్ష్మి, మురళీ కృష్ణ, జి రాజ్య లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

**చిల్లకల్లు గ్రామంలో...**



**జగ్గయ్యపేట, మేజర్ న్యూస్ :** మండలంలో చిల్లకల్లు గ్రామంలో అంజనా యూత్ ఆధ్వర్యంలో అంజం రాజు మెడికల్ షాప్ వద్ద నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. బోస్ చిత్రపటానికి ఏఎస్ఐ మంగ్యా నాయక్ పూల మాలలు వేసి,స్వాతంత్ర సాధన కోసం నేతాజీ చేసిన త్యాగాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పోలీస్ వారు యువకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## వీఎంసీ జారీ చేసిన పట్టా రిజిస్ట్రేషన్ గడువు 31 వరకు

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల నూతన భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్‌లో పాయకాపురం కాలనీస్, కొత్త రాజరాజేశ్వరి పేట ప్రాంతాలవారికి గతంలో విజయవాడ నగర పాలక సంస్థ వారు జారీ చేసిన పట్టాను రిజిస్ట్రేషన్ చేసేందుకు ఈనెల 31 చివరి తేదీ అని ఇంచార్జి కమిషనర్ డాక్టర్ డి చంద్రశేఖర్ తెలిపారు. పాయకాపురం కాలనీస్, కొత్త రాజరాజేశ్వరి పేట లో 10 సంవత్సరాలు కంటే ఎక్కువగా నివసిస్తున్న వారు విజయవాడ నగరపాలక సంస్థ వారు జారీ చేసిన పట్టా ఇంకా నూ రిజిస్టర్ రిజిస్ట్రేషన్ కానీ వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కేవలం గజం 100 రూపాయలకే రిజిస్ట్రేషన్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రధాన కార్యాలయంలో నూతన భవనం లోని గ్రౌండ్ ఫ్లోర్‌లో జరుగుతుందని, రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన వారు తమతో పాటు ఇంటి పట్టా, లింక్ డాక్యుమెంట్స్, యజమాని ఆధార్ కార్డ్, ఇంటి పన్ను రసీదు, ఇద్దరు సాక్షులు వారి ఆధార్ కార్డుల తో ఇళ్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయగలరని కమిషనర్ తెలిపారు.

## ఆస్పత్రి సూపరింటెండెంట్ కు, వినతి పత్రం అందజేసిన బీసీ సంక్షేమ సంఘం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం సర్వజన ఆస్పత్రిలో నెలకొని ఉన్న వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆస్పత్రి సూపరింటెండెంట్ కు, బి.సి సంక్షేమ సంఘం కృష్ణాజిల్లా అధ్యక్షులు శేకు బోయిన సుబ్రమణ్యం గురువారం వినతిపత్రం సమర్పించారు.అనంతరం సుబ్రమణ్యం మాట్లాడుతూ ఆస్పత్రిలో గతంలో రోజుకు రెండు పూటలా ఓ.పిలో రోగులని పరీక్షించే వైద్యులు ప్రస్తుతం ఒక పూటకే పరిమితమయ్యారని ఆరోపించారు. అలాగే ఆస్పత్రిలో మందులు ఇచ్చి ఫార్మసీ సిబ్బంది వాటిపై ఏ విధంగా వాడాలో రాయకపోవడం వల్ల రోగులు ఒక మందుకు బదులు మరోక మందు మింగడం జరుగుతొందన్నారు. అంతేకాకుండా సదరం సర్టిఫికెట్ల జారీ రెండవ అంతస్తులో పెట్టడంతో, దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సుబ్రమణ్యం వాపోయారు.ఫిజియోథెరపీకి సంబంధించి అన్ని పరికరాలు అందుబాటులో ఉన్నప్పటికీ ఫిజియోథెరపిస్ట్ అందుబాటులో లేకపోవడంతో మిక్కిలి ఖర్చుతో కూడుకున్న సంబంధిత వైద్యం అందక పేదలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. 108 అంబులెన్స్ ఆసుపత్రి వద్దకు చేరుకున్నప్పటికీ రోగిని ఆస్పత్రిలోకి తీసుకు వెళ్లే సిబ్బంది లేకపోవడంతో వైద్యం ఆలస్యం అవుతొందని ఆవేదన చెందారు.కొన్ని సందర్భాల్లో రోగికి ప్రాణాపాయ స్థితి నెలకొనే అవకాశం ఉందన్నారు.కాబట్టి పై సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సూపరింటెండెంట్ కు వినతిపత్రం సమర్పించినట్లుగా సుబ్రహ్మణ్యం తెలియజేశారు. కార్యక్రమంలో జోగి శివ, చేబోయిన కోటేశ్వరావు, భోగిరెడ్డి సుభాని, నీల పాల దుర్గా,ఎం. గోపి, బబ్బు, ఎం. పవన్, తదితర బీ.సీ నాయకులు పాల్గొన్నారు.

## కారుమంచి రాంబాబు కుటుంబానికి పరామర్శ



**విస్సన్నపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తెల్లదేవరపల్లి గ్రామంలో ఇటీవలి మరణించిన కారుమంచి రాంబాబు కుటుంబాన్ని గురువారం తిరువూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్సీపీ ఇన్చార్జ్ నల్లగట్ల స్వామి దాస్ పరామర్శించారు. మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి భీమిరెడ్డి లోకేష్ రెడ్డి, ఓలేటి దుర్గారావు, లాలయ్య, కేడిసిసి మాజీ డైరెక్టర్ భూక్యా రాణి, కృష్ణ, ఎంపీటీసీ చాట్ల మణి, మాజీ సర్పంచ్ దారావత్ శ్రీను, మాజీ పిఎసిఎస్ చైర్మన్ గంటల నాగచారి, భానవత్ దొరబాబు, వైసీపీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# క్రీడల్లో రాణిస్తే ఉద్యోగ అవకాశాలు

### పెదన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్





**కృత్తివెన్ను జనవరి 23 మేజర్ న్యూస్ :** క్రీడల్లో రాణిస్తే ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయని పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం కృత్తివెన్ను మండలం సంగమూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నియోజకవర్గ సబ్ జోన్ ఆటల పోటీలను స్థానిక శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చదువులతోపాటు ఆటలు కూడా విద్యార్థులకు అవసరమని ఆటలు ఆడటం వల్ల మానసిక ఉల్లాసం, శరీరంలో దృఢత్వం,నూతన ఉత్సాహం కలుగుతుందన్నారు. అంతేకాకుండా పోటీ తత్వం ఏర్పడి మరింత రాణించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. మండల స్థాయి నుంచి నియోజకవర్గస్థాయి తరువాత జిల్లా, రాష్ట్రం, దేశ స్థాయిలో రాణించేందుకు ఈ పోటీలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. పెడన నియోజకవర్గం లోని 4 మండలాల్లో ఉన్న అన్ని పాఠశాలల విద్యార్థులు ఆటల పోటీలలో పాల్గొని తమ సత్తా చాటాలన్నారు. సీనియర్స్, జూనియర్స్ అనే విభాగించి గురువారం సీనియర్స్ కు ఆటలు పోటీలు నిర్వహించడం జరిగిందని శుక్రవారం జూనియర్స్ కి ఆటల పోటీలు నిర్వహించటం జరుగుతుందని శనివారం ఫైనల్స్ నిర్వహిస్తామని అనంతరం విజేతలైన వారికి బహుమతులు అందించడం జరుగుతుందని వాలీబాల్,ఖోఖో, బ్యాడ్మింటన్, కబడ్డీ తదితర ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యేకు వివరించారు. జడ్పిటిసి మైల రత్నకుమారి, ఎంపీపీ కూనసాని గరుడ ప్రసాద్ మాట్లాడుతూ విద్యతో పాటు ఆయా రంగాల్లో విద్యార్థులు తమ ప్రతిభను చాటాలని తద్వారా గ్రామాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పేదరికం నిర్మూలనకు చదువే ఆయుధం



**ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**

**అమ్మా, నాన్న ప్రోత్సాహంతో ఉన్నత చదువులతో సాఫ్ట్వేర్ కంపెనీ ఎండీ నయ్యా**

**ఎమ్మెల్యే కుమార్తె ప్రత్యూష**

**గుడివాడ, మేజర్ న్యూస్:** పేదరిక నిర్మూలనకు చదువే ఆయుధమని, చదువుకు ఉన్న ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ గుర్తించి తమ పిల్లలను విధిగా చదివించాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కోరారు. గుడివాడ గీతా భవన్ రోడ్డులో గల ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో ఎన్ఆర్ఐ డాక్టర్ వాసుబాబు దాతృత్వంతో ఏర్పాటు చేసిన సైన్స్ ప్రయోగశాలను తన కుమార్తె ఎఫిషియన్సీ సొల్యూషన్స్ ఎండీ ప్రత్యూషతో కలిసి ఎమ్మెల్యే రాము గురువారం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రభుత్వ విద్యాసంస్థల బలోపేతం కోసం కృషి చేస్తానన్నారు. ల్యాబ్ ఏర్పాటు చేసిన దాతలను ఎమ్మెల్యే అభినందించారు. గుడివాడలో ఉన్న మిగతా పాఠశాలల్లో కూడా సైన్స్ ల్యాబ్ లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే రాము కుమార్తె వెనిగండ్ల ప్రత్యూష మాట్లాడుతూ బాలికల తల్లితండ్రులు తమ ఆలోచనలను మార్చుకొని ఆడపిల్లలను కూడా బాగా చదివిస్తే వారు సాధించలేనిది ఏదీ లేదన్నారు. ప్రపంచంలోని లక్షలాదిమంది యువతులు అనేక రంగాల్లో అగ్రగాములుగా ఉంటూ మహిళా శక్తిని చాటి చెబుతున్నారని ఆమె గుర్తు చేశారు. నా తండ్రి ఇచ్చిన ప్రోత్సాహంతోనే అత్యంత పోటీ ఉండే ఐటీ రంగంలో ముందుకు సాగుతున్నానని ప్రత్యూష తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, తానా మాజీ అధ్యక్షుడు అంజయ్య చౌదరి, ఎంఈఓలు విజయ్, బాలాజీ, పాఠశాల హెచ్ఎం ప్రమీలా రాణి, స్థానిక పెద్దలు, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థినీలు, తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

### ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని లబ్ధిదారుల కృతజ్ఞతలు



**జి.కొండూర్ మేజర్ న్యూస్ :** గత ఏడాది అకాల వర్షబీభత్సం కారణంగా ఎంతోమంది నిరాశ్రయులయ్యారు. చాలామంది ఆర్థికంగా నష్టపోయారు. వారిని అప్పట్లోనే ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుంది. మైలవరంలోని లకిరెడ్డి హనిమిరెడ్డి కాంప్లెక్సులో సెల్లార్లో దుకాణాలు నిర్వహిస్తున్న వరద బాధితులకు సాయం మంజూరు కాలేదు. వారంతా ప్రకృతి వైపరీత్యం వల్ల సంభవించిన అకాల వరదల వల్ల తీవ్రంగా నష్టపోయారు. అప్పట్లోనే బాధితులను పరామర్శించిన స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు వరదనీటి వల్ల నాశనమైన సామాగ్రిని, దుకాణాలను పరిశీలించారు. ఈ విషయంపై ప్రత్యేక దృష్టి పెట్టిన శాసనసభ్యులు కృష్ణప్రసాదు జిల్లా ఉన్నతాధికారులకు సమస్య గురించి వివరించారు. వారికి నష్టపరిహారం మంజూరు చేయాలని కోరారు. ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు కృషి ఫలించింది. మైలవరం ఎల్.హెచ్ రెడ్డి కాంప్లెక్సులోని 50 మందికి దుకాణ దారులకు రూ.12.75 లక్షలు మంజూరయ్యాయి. రూ.25 వేలు చొప్పున 49 మందికి రూ.12.25 లక్షలు మంజూరు కాగా, ఒకరికి రూ.50 వేలు మంజూరయ్యాయి. ఈ సాయాన్ని స్థానిక శాసనస భ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు మైలవరంలో కాంప్లెక్సు వద్ద లబ్ధిదారులకు చెక్కుల రూపంలో గురువారం అందజేశారు. ఈ సందర్భంగా వారంతా కూటమి ప్రభుత్వానికి, ఎమ్మెల్యే కృష్ణప్రసాదుకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాద్ మాట్లాడుతూ అప్పట్లో వరద బాధితులను ఆదుకునే సమయంలో పట్టణ ప్రాంతాల్లో మున్సిపాలిటీ ఏరియాలోని దుకాణాలకు మాత్రమే నష్ట పరిహారం మంజూరు అయిందన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న దుకాణదారులకు నష్టపరిహారం మంజూరు కాలేదన్నారు. ఈ సమస్య గురించి మంత్రి నారా లోకేష్ దృష్టికి, జిల్లా ఇన్చార్జి మంత్రి దృష్టికి, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, జిల్లా డిఆర్సి సమావేశంలో ప్రస్తావించినట్లు తెలిపారు. నారా లోకేష్ జన్మదిన సందర్భంగా చెక్కులను బాధితులకు పంపిణీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## మందుల షాపులను తనిఖీ చేసిన తహసీల్దార్ జాహ్నవి



**కంచికచర్ల జనవరి 23 మేజర్ న్యూస్ :** స్థానిక మందుల షాపులలో తహసిల్దార్ జాహ్నవి గురువారం ఉదయం తనిఖీలు నిర్వహించారు. మందుల షాపులలోకి వెళ్లి మందులను పరిశీలించారు. గడువు ముగింపు తేదీ మందులు ఉన్నాయా లేవా అని ఆమె పరిశీలించారు. వైద్యుల రాసిన మందులు ఇస్తున్నారా, లేక రోగులు కోరిన మందులు ఇస్తున్నారా అనే విషయం అడిగి తెలుసుకున్నారు. మందులు ధరలు అధికంగా తీసుకుంటున్నారా లేదా అని వినియోగదారులని అడిగి తెలుసుకున్నారు. తాసిల్దార్ జాహ్నవి మందుల షాపుల తనిఖీలలో మందుల షాపు యజమానులు బేజారి ఎత్తారు. పట్టణంలో తాసిల్దార్ నాలుగు మందులు షాపులను తనిఖీ చేశారు.

# ప్రతి ఒక్కరూ సోలార్ విద్యుత్తును వాడండి



## ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకానికి శ్రీకారం చుట్టిన ఎంపీడీవో, విద్యుత్ శాఖ

**కంచికచర్ల జనవరి 23 మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరు ఇంటి పై సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా విద్యుత్ బిల్లును తగ్గించుకునేందుకు యోగకరంగా ఉంటుందని ఎంపీడీవో లక్ష్మి కుమారి అన్నారు. ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకాన్ని,కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఆమె తెలిపారు. కంచికచర్ల పట్టణంలో చెవిటికల్లు రోడ్డు సెంటర్ నుండి విద్యుత్ సిబ్బంది, మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది, పంచాయతీ సిబ్బంది,వెలుగు సిబ్బందితో కలిసి ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కోటి మంది ప్రజలకు సౌర విద్యుత్ ఏర్పాటుకు రాయితీ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలియజేశారు. ఒక్కో ఇంటిపై గరిష్ఠంగా మూడు కిలోవాట్లకు 78 వేలు చొప్పున రాయితీ కల్పిస్తున్నారని తెలిపారు. ప్రధానమంత్రి సూర్యఘర్ ఉచిత విద్యుత్ పథకం కింద రాయితీ ఒక కిలోవాట్ కి 30 వేల రూపాయలు సబ్సిడీని కేంద్రం అందిస్తుందని, రెండు కిలో వాట్ల కు 60 వేలు, 3 కిలో వాట్ల కు 78 వేలు సబ్సిడీ లభిస్తుందని అన్నారు. ముడు కిలో వాట్లు సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేయడానికి 78 వేలు రూపాయలు కేంద్రం భరిస్తుందని, మిగిలిన మొత్తాన్ని ఏ పూచికత్తు అవసరం లేకుండా తక్కువ వడ్డీకే బ్యాంకుల్లో రుణాలు పొందవచ్చని అన్నారు. విద్యుత్ శాఖ అధికారి దిబ్బయ్య మాట్లాడుతూ ఈ సోలార్ విద్యుత్తు ప్రతి ఒక్కరూ వారికి అనుగుణంగా ఎన్ని యూనిట్లు వాడుకో గలుగుతారో అన్ని యూనిట్లు సోలార్ విద్యుత్తు ఏర్పాటు చేసుకోవచ్చని, ముఖ్యంగా 150 యూనిట్లు విద్యుత్తు వినియోగించేవారు ఒకటి లేదా రెండు కిలోవాట్ల లో రూఫ్ టాప్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవచ్చని 150 నుంచి 300 యూనిట్లు వినియోగించే వారు రెండు లేదా మూడు కిలోవాట్ల సామర్థ్యం కలిగిన ప్లాంట్లను ఏర్పాటు చేసుకోవాలని 300 యూనిట్లు పైగా పైబడి విద్యుత్ వినియోగించే వారు మూడు కిలోవాట్ల సామర్థ్యం కలిగిన సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. మూడు కిలోవాట్లను మించి సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేసుకున్న వారు గరిష్ఠంగా 78 వేల రూపాయలు సబ్సిడీగా పొందుతారని మిగులు విద్యుత్తును వినియోగించు కోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, వెలుగు సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది పాల్గొని ప్రజలకు తెలిసే విధంగా ప్రధాన రహదారిపై ఫ్లెక్సీ ప్రదర్శన చేసి అవగాహన కల్పించారు.



## టీడీపీ శాశ్వత సభ్యత్వం తీసుకున్న నాయకులు

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జి.కొండూరు మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వాన్ని తీసుకున్నారు. మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ వారికి డిజిటల్ రూపంలో శాశ్వత సభ్యత్వం రశీదులను మైలవరంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం అందజేశారు. జి.కొండూరు మండలంలోని హెచ్ ముత్యాలంపాడు గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి సభ్యులు కాజా బ్రహ్మయ్య, వెలగలేరు మాజీ ఎంపీటీసీ సభ్యులు చల్లగుండ్ల అజయ్ కుమార్, వెలగలేరుకు చెందిన చిరుమామిళ్ల రవికుమార్ ఒక్కొక్కరు రూ. 1లక్ష చొప్పున చెల్లించి టీడీపీ శాశ్వత సభ్యత్వం పొందారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలలో శాశ్వత సభ్యత్వాలు పొందడం పట్ల వారిని అభినందించారు. కోటి సభ్యత్వ ములకు పైగా నమోదుతో తెలుగుదేశం పార్టీ రికార్డు సృష్టించిందన్నారు. మైలవరం నియోజకవర్గంలో కూడా 67 వేలకు పైగా సభ్యత్వములు నమోదు అయినట్లు వెల్లడించారు. సభ్యత్వాల నమోదుకు సహకరించిన టీడీపీ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా శాశ్వత సభ్యత్వములు కూడా తీసుకోవాలని పార్టీ కుటుంబ సభ్యులకు సూచించారు. ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు విలువ ఆధారిత ఉత్పత్తులపై సదస్సు

### గృహ విజ్ఞాన శాస్త్రవేత్త కృష్ణవేణి



**ఘంటసాల, మేజర్ న్యూస్:** ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటశాల వారు మండల పరిధిలోని బొల్పాడు అంగన్వాడి సెంటర్ లో మహిళలకు విలువ ఆధారిత ఉత్పత్తుల పై సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కె.వి.కె సమన్వయ కర్త డా. డి. సుధారాణి కృషి విజ్ఞాన కేంద్రం లో జరిగే నైపుణ్య కార్యక్రమాల పై వివరించి మహిళలకు స్వయం ఉపాధి పొందడానికి అవగాహన కల్పించారు. చిరుధాన్యాల (రాగులు, జొన్నలు, సజ్జలు, కొర్రలు, వరిగలు, అరికెలు, సామలు, ఉదలు మొ.) గురించి వివరించి చిరుధాన్యాలతో తయారు చేసే వివిధ విలువ ఆధారిత ఉత్పత్తులను గురించి, వాటిలో లభించే పోషక విలువల గురించి, తయారీ విధానాన్ని గురించి గృహ విజ్ఞాన శాస్త్రవేత్త జి. కృష్ణవేణి వివరించారు. రాగి లడ్డు, రాగి చాక్లెట్ వారి చేత టేస్ట్ చేయించి వాటి ఆమోద యోగ్యత ను తెలుసుకున్నారు. అంగన్వాడి కార్యకర్తలు గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వాహనం ఢీకొని హోమ్ గార్డ్ మృతి

## నెల రోజుల క్రితమే కారుణ్య నియామకంతో ఉద్యోగం



**ఘంటసాల, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఎండుకుదురు శివారులోని జీలగలగండి దగ్గర గుర్తుతెలియని వాహనం ఢీకొని హోంగార్డుగా పనిచేస్తున్న యశ్వంత్ మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. మచిలీ పట్నం పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో విధులు నిర్వహించుకుని స్వగ్రామానికి తిరిగి వస్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొని హోంగార్డ్ మృతి చెందిన సంఘ టన ఘంటసాల మండలంలో గురువారం చోటు చేసుకుంది. పోలీసుల అందించిన వివరాల మేరకు చల్లపల్లి మండలం మంగళాపురం గ్రామానికి చెందిన గౌరిపర్తి యశ్వంత్ (20) సుమారు నెలరోజుల క్రితం హోంగార్డుగా కారుణ్య నియామకం కింద ఉద్యోగం పొందాడు. మచిలీపట్నం హెడ్ క్వార్ట ర్స్‌లో ఉద్యోగం చేస్తున్న యశ్వంత్ గురువారం ఉదయం స్వగ్రామమైన మంగళా పురం వస్తుండగా ఘంటసాల మండలం ఎండకుదురు శివారు జీలగలగండి సమీపంలోని దెయ్యపు కాలువ వద్ద జాతీయ రహదారి పై గుర్తుతెలియని వాహనం ఢీకొనగా తలకు తీవ్ర గాయమైంది. అక్కడ స్థానికులు గుర్తించి 108 వాహనం ద్వారా మచిలీపట్నం ఆస్పత్రికి తరలించారు. అక్కడ పరీక్షిం చిన వైద్యులు మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడ వెళ్లాలని సూచించగా విజయవాడలోని ఓ ప్రయివేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా పరీక్షించిన వైద్యులు యశ్వంత్ అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న యశ్వంత్ తండ్రి శ్రీనివాసరావు ఏడాది క్రితం గుండెపోటుతో మరణించగా ఆ ఉద్యోగాన్ని కారుణ్య నియామకం కింద కుమారుడైన య శ్వంత్ ఇచ్చారు. కుటుంబాన్ని పోషిస్తున్న భర్త చనిపోవడంతో ఉద్యోగం పొం దిన కుమారుడు కుటుంబానికి అండగా ఉంటుండగా రోడ్డు ప్రమాదంతో ఉన్న ఒక్కగానొక్క కుమారుడిని కోల్పోవడంతో తల్లి, అతని సోదరీలు ఏడు స్తున్న తీరు చూపరులను కంటతడి పెట్టించింది. యశ్వంత్ తల్లి నాగ కోటేశ్వ రమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఘంటసాల పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ సిహెచ్ పద్మారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## 200 మందికి కంటి వైద్య పరీక్షలు



**ఎ.కొండూరు, మేజర్ న్యూస్:** ఎ.కొండూరు మండలం చీమలపాడు గ్రామంలో గురువారం మెయిన్ సెంటర్‌లోని 200 మందికి, విజయ వాడ మ్యాక్సీవిజన్ సూ పర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి, కంటి వైద్య నిపుణులు డాక్టర్ అహ్మద్ పాషా ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. పరీక్షల అనంతరం రోగులకు అవసరమైన కళ్ళజోళ్ళు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిరతన్న దాత, నబీబుల్ ఔలియా, సూఫీ మొహమ్మద్ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ ఔలియా వారి (అల్లుడు) ఎండి. పర్వేజ్ అహ్మద్, మత గురువు ఎండి మక్కి అష్రఫ్, పఠాన్ అస్లాం ఖాన్, ఎండి. గౌస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విలేకరి ఈశ్వర్ కు ఎమ్మెల్యే కాగిత పరామర్శ



**కృత్తివెన్ను జనవరి 23 మేజర్ న్యూస్ :** సీనియర్ విలేఖరి కృత్తివెన్ను ప్రెస్ క్లబ్ కార్యదర్శి ఈశ్వర్ తల్లి కడపాల వీర రాఘవమ్మ ఇటీవల మరణిం చడంతో గురువారం దశ దిన కార్యక్రమం నిర్వహించారు. పెడన శాసనస భ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ విలేఖరి ఈశ్వర్ ను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వీర రాఘవమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి ఒడుగు తులసిరావు, కోమళ్ళపూడి నీటి సంఘం అధ్యక్షులు కూనసాని శ్రీనివాసరావు, కూనసాని చిన్నా, వలవల తాతాజీ, మాజీ నీటి సంఘం అధ్యక్షుడు దాసరి ఆదినారాయణ, జనసేన నాయకులు దాసరి ఆదినారాయణ తోట నాగబాబు గౌరిశెట్టి సుబ్బారావు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన డీఎస్పీ రాజా



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** గురువారం కలెక్టరేట్ లో చాంబర్‌లో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీని బందరు డిఎస్పి చప్పిడి రాజా,ఇటీవల బం దరు డిఎస్పిగా బాధ్యతలు చేపట్టిన చప్పిడి రాజా మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు.

## హెల్మెట్ ధరించండి గమ్యస్థానానికి క్షేమంగా చేరండి

### సీఐ.పి.వెంకటేశ్వర్లు



**జగ్గయ్యపేట,జనవరి 23, మేజర్ న్యూస్ :** మండలంలో చిల్లకల్లు గ్రామంలో జగ్గయ్యపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ పి వెంకటేశ్వర్లు తన సిబ్బందితో కలిసి ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ పై అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్ ధరించండి ప్రా ణాలను కాపాడుకోండి అనే నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు అవగా హన కల్పిస్తున్న, నిర్లక్ష్యంగా బైకులపై తిరుగుతున్న వారిని చిల్లకల్లు కూడలి లో హెల్మెట్ ధరించని వారిని ఆపి వారికి కౌన్సిలింగ్ ఇవ్వటం జరిగిందని అన్నారు.మొదటి తప్పిదంగా వదిలేస్తున్నామని మరోసారి కనబడితే మాత్రం ఎక్కువ మొత్తంలో జరిమానా వేయడం జరుగుతుందని సర్కిల్ ఇన్స్పెక్టర్ పి వెంకటేశ్వర్లు ద్విచక్ర వాహన దారులను హెచ్చరించడం జరిగిందన్నారు. ఆయనతోపాటు చిల్లకల్లు ఎస్ఐ టి.సూర్య శ్రీనివాస్,ఏఎస్ఐ మంగ్యా నాయక్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పట్టుదలకు ప్రతిరూపం నారా లోకేష్




**ప్రజాసేవకై అనునిత్యం అంకితభావంతో పనిచేస్తున్న యువనాయకుడు**

**మంత్రి నారాలోకేష్ పుట్టిన రోజు వేడుకలలో యువ నాయకుడు గద్దె క్రాంతి కుమార్**

**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** గురువారం సాయంత్రం, 06:00 గంటలకు ఎన్టీఆర్ సెంటర్ 17వ డివిజన్ రాణి తోట డౌన్ నేషనల్ హైవే సర్వీస్ రోడ్డులో అన్న నందమూరి తారక రామారావు విగ్రహా వద్ద, తెలుగుదేశం పార్టీ నాయకులు కొప్పోలు శ్రీనివాస్ చౌదరి ఆధ్వర్యంలో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కు పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ ఫ్రూట్స్ పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు విజయవాడ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు గద్దె రామమోహన్ తనయుడు యువ నాయకుడు గద్దె క్రాంతి కుమార్ పాల్గొన్నారు. ఎన్టీఆర్ జిల్లా తెలుగు యువత అధ్యక్షులు ఎస్ కే నాగూర్ చేసినారు కేక్ కటింగ్ ఫ్రూట్స్ పంపిణీ జరిగింది. విజయవాడ తూర్పు నియోజకవర్గం యువ నాయకుడు గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ పట్టుదలకు ప్రతిరూపం, యువగళం సారథి నవశకానికి వారధి... రాష్ట్ర భవితకు ఆశాజ్యోతి... తండ్రికి తగ్గ తనయుడిగా, అఖిలాంధ్ర ప్రజాసేవకై అనునిత్యం అంకితభావంతో పనిచేస్తున్న యువనాయకుడు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కి జన్మదిన శుభాకాంక్షలు. మీరు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, మీరు మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆ భగవంతుడ్ని ప్రార్ధిస్తున్నాను అని అన్నారు.

ఈ కార్యక్రమంలో 17వ డివిజన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముని పోలిపల్లి, పగడాలు వెంకటేశ్వర్ రెడ్డి, 17వ డివిజన్ టిడిపి ప్రధాన కార్యదర్శి మొకర అదిబాబు, పల్లా సాగర్, పట్ల రమణ, మొకర వెంకటరమణ, ఎస్.కె మహబూబ్ భాష, అవనాపు శ్రీను, బోని తమ్మినాయుడు, పగడాల చెన్నారెడ్డి, గుడివాడ వరలక్ష్మి, పెట్ల సత్తిబాబు, గుడివాడ జానకిరామ్, కలగంటి వెంకట కిషోర్, నడికుప్పల రవి, సారిపల్లి డేవిడ్ రాజ్, కండబోతు వెంకన్న, సలీం భాయ్, తదితరులు పాల్గొన్నారు.

# యువతకు స్ఫూర్తి నారా లోకేష్

**టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్**




**విజయవాడ, మేజర్ న్యూస్ :** వైకాపా వారు ఇబ్బందులకు యువగళంలో ఎదురైన కష్టాలకు తలొగ్గకుండా నారా లోకేష్ యువగళం పాదయాత్ర దిగ్విజయంగా పూర్తి చేసి, ఓడిన చోటే నిలిచి గెలిచి తన సత్తా చాటుకుని రాష్ట్రంలోని నారా లోకేష్ స్ఫూర్తిగా నిలిచారని టిడిపి యువ నాయకులు గద్దె క్రాంతికుమార్ పేర్కొన్నారు. యువతకు గురువారం ఉదయం పటమట ఎన్టీఆర్ సర్కిల్ వద్ద నారా లోకేష్ జన్మదిన వేడుకలను యువ నాయకులు గద్దె క్రాంతికుమార్ నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. మొదట ఎన్టీఆర్ విగ్రహానికి గద్దె క్రాంతి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ శ్రేణులు, యువత సమక్షంలో కేకు కట్ చేసి నారా లోకేష్కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా గద్దె క్రాంతికుమార్ మాట్లాడుతూ తాను ఒక సందర్భంగా నారా లోకేష్తో కలిసి మాట్లాడినప్పుడు అన్న మీరు రాష్ట్రంలో టిడిపి సులభంగా గెలిచే ఏ స్థానంలో ఆయినా పోటీచేయపచ్చుగా అని ఆడిగితే పార్టీ స్థాపన నుంచి మంగళగిరి గెలవలేదని, అటువంటి స్థానంలో గెలిచిచూపించాలని అనుకున్న అందుకే గెలిచి చూపించాని తెలిపారని, అప్పుడు ఆయన ధైర్యం, పట్టుదల, సంకల్పం ఎంత గొప్పదో తెలిసిందన్నారు. గెలుపు, ఓటములతో కాదు అనుకున్నది సాధించాలనే మాటలు నాలాంటి వారికి ఎంతో స్ఫూర్తిగా నిలిచాయన్నారు. నారా లోకేష్ 2014-19 మధ్య పంచాయితీరాజ్ శాఖామంత్రి అన్ని గ్రామాల్లో రోడ్లు వేయడం, నగేరా నిధులు గ్రామాలను అభివృద్ధి చేయడం ద్వారా కేంద్ర నుంచి అవార్డులు పొందారన్నారు. యువత అంటే దేశానికి, రాష్ట్రానికి బలం అటువంటి యువత మంచి మార్గాలను ఎంచుకుని సమాజానికి ఉపయోగపడాలని గద్దె క్రాంతికుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ముమ్మనేని ప్రసాద్, చెన్నుపాటి క్రాంతిశ్రీగాంధీ, పొట్లూరి సాయిబాబు, జాస్తి సాంబశివరావు, ఎస్. ఫిరోజ్, సర్రా కిషోర్, గరికపాటి శ్రీనివాస్ (బద్రి), దాసరి గాబ్రియేలు, నందిపాటి దేవానంద్, పడాల గంగాధర్, దేవేంద్ర, శాయన బుజ్జి, కొలసాని నాగమణి, వీరంకి డాంగే కుమారి, తాడి బాబూరావు,రాయవరపు అశోక్, నాగూర్, సిరాజ్, హనీఫ్, డి.సన్నిధి, భాగం సాయి, తోట శ్రీనివాస్, బండి కోమలి, కడియాల భవానీ, పి.రత్నశ్రీ, చిట్టా నిర్మాల, షేక్. షకీలా, మల్లెల రామకృష్ణ, మొకర ఆదిబాబు, కోడూరు సుబ్రహ్మణ్యం, బావిరాజు నాని, పవన్, టి. రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# చదువుతో పాటు ఆటలు ముఖ్యమే..!



**ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు**

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** చదువుతోపాటు ఆటలు, పాటలు కూడా ముఖ్యమేనని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మైలవరం మండలం చంద్రగూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురు, శుక్రవారాల్లో రెండు రోజులపాటు నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలను ఏర్పాటు చేశారు. ఈ క్రీడాపోటీలను స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు గురువారం ప్రారంభించారు. ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. జాతీయ గీతాన్ని ఆలపించారు. విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ సంయుక్త ఆధ్వర్యంలో వసంత, జనసేన యూత్ నిర్వహణ కమిటీ నేతృత్వంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నారు. నియోజవర్గ స్థాయిలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులకు అండర్ 14, 17 విభాగంలో కబడ్డీ, కోకో, వాలీబాల్ పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ క్రీడలు దేహధారుడ్యానికి, మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయన్నారు. క్రీడాకారులను అభినందించారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులలో ప్రతిభను వెలికి తీసేందుకు ఇక్కడ క్రీడా పోటీలు ఏర్పాటు చేసిన నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. క్రీడాకారులు నియోజకవర్గ స్థాయిలో మంచి ప్రతిభ చూపి, జిల్లా స్థాయికి వెళ్ళాలని ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కూడా క్రీడలను ప్రోత్సహిస్తుందన్నారు. ఈ పోటీల్లో పాల్గొన్న చిన్నారులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం క్రీడాకారులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. చంద్రగూడెం ప్రధాన సెంటర్లో అన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలలో పాల్గొని కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## మహారాష్ట్రలో లోకేష్ జన్మదినవేడుకలు

**విజయవాడ / మహారాష్ట్ర, మేజర్ న్యూస్ :** ఉన్నత విద్యావంతుడు.. విద్యాశాఖమంత్రిగా స్వల్పకాలంలోనే విద్యారంగాన్ని గాడిలో పెట్టి, ఉపాధి కల్పనే లక్ష్యంగా సరికొత్త సంస్కరణలు తీసుకోస్తున్న యువ నాయకుడు నారా లోకేష్ మరెన్నో జన్మదినోత్సవాలను జరుపుకోవాలని టీడీపీ విజయవాడ అర్బన్ కార్యదర్శి మైలమూరి పీరుబాబు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం నారా లోకేష్ 42వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకోని మహారాష్ట్రలోని ఘృష్ణేశ్వర జ్యోతిర్లింగ దేవాలయం ప్రాంగణంలో లోకేష్ నాయకత్వంలో టీడీపీ మరింత బలోపేతం కావాలంటూ నినాదాలు ఇచ్చుకుంటూ కేక్ కట్ చేసి టీడీపీ శ్రేణులు ఒకరినోకరు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా 17వ డివిజన్ మాజీ కార్పొరేటర్, ఆ డివిజన్ అధ్యక్షురాలు రాయ రంగమ్మ మాట్లాడుతూ యువతకు ఉపాధి కల్పన, నైపుణ్యాభివృద్ధికి చర్యలు చేపట్టి రానున్న రోజుల్లో లక్షలాది ఉద్యోగాలు కల్పించేందుకు మా యువ నాయకుడు నారా లోకేష్ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారన్నారు. సామాన్యులకు అండగా ప్రజాదర్బార్ తో భరోసాగా నిలిస్తూ, తలుపుతట్టిన వారికి తోడుగా నిలుస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు దైదా మహేష్, సున్నాభి, ఇంట్ల వెంకటేశ్వరరావు, మొకర లక్ష్మి, అమీనాభీ, భద్ర, ఫాతిమా రమీజా తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.ఐ.ఆర్.డిలో మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు



**విజయవాడ మేజర్ న్యూస్ :** ఎంపి కేశినేని శివనాథ్ ఆధ్వర్యంలో జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థ, పంచాయితీరాజ్ ల సహకారంతో వికసిత్ పంచాయిత్‌లో భాగంగా గ్రామాభివృద్ధితో పాటు ఆర్థికాభివృద్ధి సాధించేందుకు ఎన్టీఆర్ జిల్లాలోని స్వయం సహాయక సంఘాల మండల అధ్యక్షులకు స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన సదస్సు గురువారం హైదరాబాద్ రాజేంద్రనగర్ లోని జాతీయ గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ (ఎన్.ఐ.ఆర్.డి.పి.ఆర్) సంస్థ లో ఏర్పాటు చేయటం జరిగిందని ఎంపి కేశినేని శివనాథ్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ అవగాహన సదస్సుకి హాజరైన సభ్యులు ఎపి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి మంత్రి నారా లోకేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, ఎన్టీఆర్ జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కందుల కల్పన, మైలవరం నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రకాష్, తిరువూరు నియోజకవర్గం సీనియర్ నాయకులు గణేష్ గౌడ్, జగ్గయ్యపేట నియోజకవర్గ సీనియర్ నాయకులు జామా ఆనందరావు మంత్రి లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999